# 'ఆమె'

సాయంకాలం ఆరు గంటలయింది

ఆఫీసునుంచి సరాసరి పార్కుకు చేరుకున్నాను. ఇంకా అప్పారావుగారు, శాస్త్రిగారు చేరుకొనలేదు.

మేము ముగ్గురము కలుసుకొనే ముఖ్య కూడలి ఇదే। రోజు మాకు సాయంకాలం 7 8 గంటల వరకూ కాలక్షేపం కూడ ఇక్కడే-

ఈవాళ వారు ఇంకా రాలేదు. పార్కు చుట్టు తిరుగుతున్నాను. అలా తిరుగుతున్న నాకు ఎదురుగావున్న దృశ్యం చూచేటప్పటికి- కళ్ళుతిరుగుతున్నంత పని జరిగింది

ఒక చిన్న పాపను ఒక 17 సం॥రాల బాలిక కొడుతూంటే చూడలేకపోయాను. చాలా బాధ అనిపించింది -

క్రిందపడ్డ ఆ పిల్లను పైకి తీసి-కోవంగా ఆమెకేసి చూసి ఆ పాపను ఎత్తుకున్నాను.

"మీరు మనుష్యులేనా.... మీకు మనసు లేదు.... చంటిపిల్లను కొట్టడానికి ।।"

అని అంటూ.... మరి మాటాడలేక ఆమె ముఖంకేసి చూస్తూ ఉండిపోయాను.

"క్షమించాలి.... ఏదో అన్నాను చిన్న పిల్లలను చూస్తే నాకు చాలా ఇష్టం. వాళ్లు ఏడుస్తూంటే- అసలు చూడలేను" అన్నాను-మరల- బొంగురుపోయిన కంఠంతో-

"ఏం చేయను చెప్పండి? పార్కుకు వచ్చినప్పటినుంచి చూస్తున్నాను- "అది కావాలి ఇది కావాలి" అని ఒకే ఏడుపు.... దీని వయసు వాళ్లు ఆడుకుంటూంటే.... దీన్ని ఎత్తుకు తిప్పాలి."- అని ఆమె ఇంకా చెపుతూంటే-

"అంత సముదాయించలేని వారు పార్కుకు ఎందుకండి తీసుకురావడం?"

"................"

"మరొకలా భావించకండి" అంటూ కోపంగానె.... తిరిగి వెళ్ళాను.

ఈ లోగా అప్పారావుగారు శాస్త్రిగారూ వచ్చారు

"ఏమండి ఇంత ఆలస్యంగా వచ్చారు" అన్నా వాళ్ళ ముందు కూర్చుంటూ-

అప్పారావుగారు.... ఆఫీసు విషయాలు ఏదో చెప్తున్నారు. సరిగా వినటంలేదు.

రచన:

**విజయ భాస్కర్**

ఇంకా ఆ పిల్ల ఏడుపు నా చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే వుంది.

తర్వాత మాటల సందర్భంలో ఆమె ప్రవర్తన గురించి చెప్పాను.

శాస్త్రిగారు ఎంతో బాధపడి పోయారు-

ఆయనకు చిన్న పిల్లలంటే చాలా అపేక్ష. ఒకసారి ఆయనే కాబోలు నాతో అన్నారు.

"చిన్న పిల్లలను.... అతి చనువుగా వుంచకూడదు. దూరం వెళ్ళేటప్పుడు- వాళ్ళు మనల్ని వదలలేక బెంగపెట్టుకుంటారు."

ప్రచురణకు స్వీకరించిన
పోటీ కథానిక

ఆయన అన్నగారి అమ్మాయి- ఆయన చేతుల్లో పెరిగి పెద్దదయింది. కాని దురదృష్టవశాన ఆమె ఈయన దగ్గరలేని తరుణంలో చనిపోయింది

నాటికి నేటికి పిల్లను చూస్తే ఎటువంటి పని వున్నాకూడ... ఒక్క క్షణం వారిని- ఆయన ముద్దాడకుండా వెళ్ళరు.

క్రమంగా చర్చముగిసి ఇంటికి చేరుకున్నాను. మర్నాడు తప్పక ఆమెను చూపిస్తానని వారికి చెప్పాను

* * *

మర్నాటి సాయంకాలం- మా నిర్ణీత కాలానికి మేము చేరుకున్నాం కాని- ఆమె రాలేదు. ఆ పాప నుటుక్కు వస్తూంది. వెనుకగా.... పాప తండ్రి అనుకుంటాను వస్తున్నారు.

పాప ననుచూసి నవ్వింది.

"రా పాప" అని చేతులు చాచాను. ఆమె రాలేదు కాని నాకేసి చూసి నవ్వుతూ తండ్రితో కలిసి వెళ్ళిపోయింది.

నిరాశతో మేము విడిపోయాం.

* * *

ఆఫీసుకు బయలుదేరి వెడుతున్నాను. ఉదయం నుంచి.... ఎందుకో- మనసు బాగులేదు.

ఎదురుగా ''ఆమె....'' వస్తూంది.

ఏదో తెలియని తప్పుచేసినవాడిలా భయపడి తొందరగా నడవడం మొదలు పెట్టాను.

"నమస్కారమండి"

ఒక సంస్కారంగల యువతి.... నడి రోడ్డుమీద "నమస్కారమండి'' అంటే ఏం చెపుతాను. తను ఎవరు - నేను ఎవరు....

క్షణకాలంలో తేరుకున్నాక ప్రతి నమస్కారం చేశా.

చేతిలో ని ఫైలు చూసింది కాబోలు- "ఆఫీసుకు బయలుదేరారా"

అని ఆమె అంటూండగానే-నేను సాగిపోయాను. చదువుకున్న - ఆ స్త్రీ -అంత నిర్భయంగా మాట్లాడినా - నాకు చాలా భయం వేసింది.

సాయంకాల మేము మరల పార్కులో కలసుకున్నాము. ఆమె వెంట - ఆ పాప కూడ వుంది.

పాప నను చూసి గుర్తుపట్టినా - ఆ ఆధునిక యువతిని చూస్తూంటే మాట్లాడడానికి భయంగా వుంది.

ఇంతలో నాకు ఒక చిన్న సంఘటన గుర్తుకు వచ్చింది.

ఒకసారి నా స్నేహితుడు - వాడి స్నేహితుణ్ణి చూడటానికని హైదరాబాదు వెళ్ళినపుడు - వీళ్ళు పబ్లిక్ గార్డెన్సుకు వెళ్ళారుట ఇంకో స్నేహితుడు వస్తే - ఇప్పుడే వస్తానని వీడి స్నేహితుడు అతనితో కలసి వెళ్ళాడట. ఈలోగా ఎవరో ఒకామె వచ్చి - వీడి ప్రక్కన కూర్చుందిట. పైగా వీడితో ఏదో మాట్లాడబోతె.... వీడు సిగ్గుపడి లేచి వచ్చాడు. పాపం ఆమె వాడిని "కంట్రీస్టఫ్" అంది.

ఇప్పటికి ఆ సంఘటన గుర్తుకు వస్తే కించిత్ బాధ కలుగుతుంది.

తనతో మాట్లాడనంతమాత్రాన కంట్రీ స్టఫ్‌గా కట్టిన ఆ ఆధునిక నవయువతిని తలచుకుంటే - జాలి వేస్తూంది. ఆమె ఇప్పుడు ఎలా వుందో కాని - నా మిత్రుడు యమ్, ఎ. పాసయి - లక్షణంగా పెళ్ళి చేసుకొని లెక్చరరు చేస్తున్నాడు.

"నమస్కారమండి"

బహుశా ఆమెకు అంతకుమించి మాట్లాడటం చాతనయి వుండదు. అనుకుంటూ వంచిన తలఎత్తి చూశాను

ఆశ్చర్యం!! ఆమె కాదు - అన్నది, ఆ చిన్న పిల్ల-

"కూర్చో పాప" అని కూర్చోబెట్టి "ఆమె...." కేసి చూశాను.

ఆమె దూరంగా నిలబడి అచటవున్న మొక్కలను చూస్తోంది.

నీపేరేమిటి పాపా"

"నిర్మల"

"ఏం చదువు తున్నావు"?

" నాలుగు " అంటూ నాలుగు వేళ్ల చూపింది.

"నీపేరేమిటి?"

ఈసారి పాప వంతు. నిశ్చేష్టితుణ్ణయాను - ఆ ప్రశ్నకు. బహుశా అది పాప అడిగి వుండదు.

"చెప్పవూ ?"

"..........." సమాధానంలేక ఆమె కేసి చూశాను.

"అయితే నేను వెళ్ళిపోతా" నంటు లేచింది - నిర్మల

"చెపుతాను. కూర్చోమరి" అంటూ- 'ఆమె....'ను ఇటు రప్పించాలని-నిర్మలను కూర్చోబెట్టి అటు చూశాను.

"పిన్ని పేరు శశి"

కొయ్యబారిపోయాను. హృదయస్పందనం నిలిచి - మళ్ళీ కొట్టుకోవడం ప్రారంభించింది.

నువు వెళ్ళి ఆడుకో నిర్మలాఅని- త్వర త్వరగా పార్కునుంచి బయట పడ్డాను.

అటు చూసినంతమాత్రాన నా వుద్దేశ్యం గ్రహించినట్లు మాట్లాడిన నిర్మల ఎంత తెలివయింది-

ఒక వారం రోజులవర్కు పార్కుకేసి వెళ్ళడం మానుకున్నాను.

సాయంకాలం ఇంటికిరాగానె ఒకసారి నిర్మల మా ఇంట్లో వుండడం చూశాను.

"ఏమిటిలావచ్చావు"

మా చెల్లెలు చెప్పింది. తను తీసుకు వచ్చానని.

"నీపేరు రాజు కదూ"

నవ్వుతూ మా చెల్లెలికేసి చూసా. అది చెప్పింది "నీ ఫోటో చూసి నిన్ను అడిగిందిరా - చెప్పాను" అని.

మర్నాడు అప్పారావుగారు, శాస్త్రిగారు కలసినపుడు చెప్పాను.

"నిర్మల చిన్నపిల్లయినా చాలా తెలివయిందండి. మొత్తానికి నాపేరు తెలుసుకుంది" అంటు జరిగింది తెల్పాను.

శాస్త్రిగారు నవ్వి పూరుకున్నా- "అప్పారావుగారు మటుక్కు జాగర్త రాజూ...." అంటూ నవ్వారు.

అర్థంకాక "అంటే మీ వుద్దేశ్యం?" అన్నా.

"మరొకసారి చెపుతాను" అంటూ మాట మార్చారు.

* * *

నేను బజారు పోవాలంటే—వాళ్ళ ఇంటి ముందు నుంచి వెళ్ళాలి

ఒకసారి నిర్మల "మా ఇంటికిరమ్మని" అడిగింది.

"అలాగే వస్తానన్నాను."

నిర్మల తండ్రి రామారావుగారు నాకు పరిచయం చేయబడారు- ఒక విచిత్ర పరిస్థితిలో-

పార్కులో ముఖ్యంగా నేనూ- నిర్మలా ముందు కలసుకొనేవారం. నా మిత్రులు వచ్చేలోగా కాలక్షేపం- పాప తోటే-

"టెంపరరీ" జాబు చేస్తూండడంవల్ల నన్ను వుద్యోగంలోంచి తీసివేశారు.

ప్రస్తుతం ఖాళీగానె యుంటున్నాను. అందువల్ల కావలసినంత ఖాళీ.

రామారావుగారు ఒకసారి వచ్చేసరికి- పార్కులో నేనూ- నిర్మలా కూర్చుని వున్నాం.

ఏమిటో చెప్తూంది. "వాళ్ళ అమ్మ కొట్టిందిట. నాన్న అమ్మను కేకలేశారుట. పిన్ని వచ్చి- తీసికు వెళ్ళిందిట"అంటూ.

రామారావుగారు వచ్చారు. నిర్మలను తీసుకు వెళ్ళడానికి.

నేనే చెప్పాను. నిర్మలకూ- నాకూ స్నేహం ఎలా అయిందదీను.

"మా శశికి- కొంచెం ఓర్పు తక్కువలెండి" అని నవ్వారు, ఆయన.

(తరువాయి 24వ పేజీలో)

## ఆమె

(10వ పేజీ తరువాయి)

మా కబుర్లలో వుద్యోగం పోవడం గురించి చెప్పాను.

"మళ్ళీ ఏదయినా ప్రైవేటు చేస్తున్నారా ?

"చేస్తున్నానండి"

అంతే మా సంభాషణ.

క్రమంగా నేనూ రామారావుగారు స్నేహితులమవుతున్నాం.

ఇంతకూ- మా స్నేహం ఎంతవరకూ అంటే-

ఇంటి దగ్గర వుండి- ఒకసారి నన్ను పిలిచారు.

ప్రప్రథమంగా వెళ్ళాను.

"రావోయి రాజూ ! ఏమిటి ? నీ ప్రయత్నాలు ఎంతవరకూ వచ్చాయి ?"

"ప్రయత్నాలలోనే వున్నానండి, ఇంకా ఏమీ రాలేదు"

"మా ఆఫీసులో ఒక ఖాళీ వుంది. ప్రయత్నిస్తాను. ఏమంటావు."

"తప్పక ప్రయత్నించండి." తర్వాత పాప ఇచ్చిన కాఫీ త్రాగి వచ్చేశాను. రామారావుగారు నాకు మరింత సన్నిహితు లయ్యారు.

* * *

ఒక సాయంకాలం-

రామారావుగారి ఇంటికి వెళ్లాను. లోపల శశి చక్కటి సంగీతం పాడుతూంది. లోప లకు "వెళ్దామా" అని అనుకుంటూంటే-

ఆమె వచ్చి 'రండి. బావ ఇప్పుడే వస్తారు' అని ఆహ్వానించింది.

ప్రప్రథమంగా అనుకున్నాను- శశి చాలా అందమయినదని.

''రామారావుగారితో చెప్పండి. మళ్ళీ వస్తానని' అన్నా.

"ఎందుకు- ఇప్పుడే వస్తున్నారు- వుండండి" అంటూ ఆమె లోపలికి వెళ్ళింది.

తిరిగి వస్తూ కాఫీ తీసుకు వచ్చింది.

"తీసుకోండి"

"పాప లేదాండి"

"పాపకు జ్వరం, బావ పైన వున్నారు. 'వస్తున్నాను' కూర్చోమని చెప్పారు."

పాపకు జ్వరమా- ఎక్కడ వుందండి"

"ముందు కాఫీ తీసుకోండి''

"సరే'' నంటూ కాఫీ పూర్తిచేసి ఆమె వెంట మేడ మీదికి వెళ్ళాను

మంచము మీద పాప నన్ను చూడగానే లేచి కూర్చుంది-

"పడుకో పాపా'' అంటూ మంచం పైన కూర్చున్నాను.

బాబాయి ! నువు నా దగ్గర వుండవూ నాకు భయమేస్తూంది. పిన్ని వుంటం లేదు...."

పాపతో స్నేహమయినది మొదలు ఈ రోజు వర్కూ ఏమి మాట్లాడినా- పాప- చాలా బాధ, సిగ్గూ కలిగేలా మాట్లాడుతుంది. చాలా పెద్దవాళ్ళు మాట్లాడిన విధంగా మాట్లాడుతుంది.

"అలాగేనమ్మా ! తప్పకుండ వుంటాను- పడుకో''

''రాజూ ! వచ్చారు ! నిర్మల మందు తీసుకోలేదు. నువ్వు ఇస్తే తాగుతుందేమో చూడు'' అంటూ రామారావుగారు మందు తెచ్చారు.

"పాపా మందుతాగు" అన్నా.

అప్పటివర్కూ చూస్తున్నది. కళ్ళు మూసుకొని పడుకొంది.

"చూడమ్మా. మందుతాగితే జ్వరం తగ్గుతుంది. ఎంచక్కా మా ఇంటికెళ్ళొచ్చు- పార్కు చూడొచ్చు - తాగమ్మా"

అంటూ బలవంతాన త్రాగించాను.

పాప పడుకున్నాక బయటకు వచ్చాను

రామారావుగారు ఎంతో పొంగి పోయారు. ఆనాటి నుంచి వారింట్లో ప్రత్యేక స్థానం.

ఈసారి శశితో మాట్లాడడానికి భయం అవసరములేదు. అంత స్వాతంత్ర్యము సంపాదించాను.

* * *

రామారావుగారు ఒకసారి నా వివాహం గురించి ప్రస్తావించారు.

నేను ఏ సమాధానం చెప్పలేదు.

ఆయనే అన్నారు "శశివాళ్ళ మరద లుట. వారు ఇద్దరే అప్పచెల్లెళ్ళట. మామ గారు పోతూ పోతూ శశిని రామారావుగారి చేతుల్లోపెట్టి పోయారుట"

"ఆలోచించి చెప్తానన్నాను.

పాపకు జ్వరం తగ్గింది మళ్ళా నేనూ పాప పార్కులో కలుసుకుంటున్నాము. ఈసారి శశి, నిర్మల పార్కుకు వచ్చినా నా ముందుకు రావడానికి భిడియపడటం మొదలు మొదలు పెట్టింది.

పెండ్లి విషయంలో- ఒకసారి శశి అభిప్రాయం తెలుసుకుంటే మంచిదనిపించింది

"ఒకసారి మా ఇంటికి రండి" అని ఆహ్వానించాను- శశిని.

"తప్పక వస్తానండి"

మొన్నటివర్కూ భిడియపడ్డ ఆమె కొద్ది సరదాగా మాట్లాడడం మొదలు పెట్టింది.

శశిని అడిగాను ఒకసారి.

"చూడు శశీ- బావగారు నా వివాహాన్ని గూర్చి అడుగుతున్నారు. ఇంకా నేనేది చెప్పలేదు. నీ ఉద్దేశం ఏమిటి ?"

"మీ ఇష్టం"

"ఇంకా నువ్వు ఇవాళ నీ ఇష్టం అంటున్నావు కాని- పాప చాలా రోజుల క్రితం నన్ను "బాబాయి"ని చేసింది అన్నా.

ముసి ముసి నవ్వులు నవ్వుతూ వూరుకొంది.

ఆ సాయంకాలం నేనూ. శశి మా ఇంటికి వచ్చేటప్పటికి- రామారావుగారు భార్య అక్కడ వున్నారు.

పరిస్థితి అర్థమయింది.

సరే ! మొత్తానికి నా పెండ్లి శశితో నిశ్చయ మయింది.

* * *

అప్పటివర్కూ నా డైరీ చదువుతున్న - మా మూర్తి తలపైకెత్తి - నను చూసి

(తరువాయి 28వ పేజీలో)

## ఆమె
(24వ పేజీ తరువాయి)

మొత్తానికి శశితో స్నేహం ఒక సంవత్స రంపాటు జరిగిందన్నమాట"

"నిజం రాజు! అప్పారావు ఇప్పుడే మీ వివాహం గురించి చెప్పాడు. అందుకే సరదా కోసం నిన్ను డైరీ అడిగింది" అంటూ డైరీ నా చేతి కిచ్చాడు.

నా వివాహం అన్న శుభలేఖ చూసుకు వచ్చిన నా మిత్రుడు మూర్తి.

మందహాసం చేస్తూ డైరీ తీసుకున్నాను.

"పరిస్థితులు ఒకొక్కప్పుడు మనకు అనుకూలంగా వుండవచ్చు. వుండకపోవచ్చు. కాని దాని ఫలితం ఆ పరిస్థితులలోవున్న మనుష్యుల మనస్తత్వాలనుబట్టి ఆధారపడివుంటుంది"

అంటూ మందహాసం చేశాడు. రాజు వురఫ్ రాజశేఖరావు.

## డాక్టర్ ప్రసాద్
(18 వ పేజీ తరువాయి)

పూర్తిగా విషమించినట్లు తెలుసుకున్నాడు ప్రసాద్. చివరికి రాజీగా అన్నాడు!

"చూడు సరూ!.... నిజానికి నేనామెను ప్రేమించడం లేదన్న సంగతి నా అంతరాత్మకి తెలుసు!. నాకు తెలియకుండా ఆమె నా మీద ఏవో ఆశలు పెంచుకుంటే అందుకు నేనెలా బాధ్యుణ్ణవు తాను?.... నిజం నిలకడమీదగాని తేలదు!...."

'నీ ఉపన్యాసం వినే ఓపిక నాకు లేదు!'

"సరే వెళ్తున్నాను." అంటూ వెనుదిరిగేడు ప్రసాద్.

"ఆ చీరకూడా తీసుకుపో...." అందామె

"అది నీ గురించే తెచ్చాను."

'ఒకడు కట్టివిడి'చినది కట్టుకునే దుర్గతి నా కింకా పట్టలేదు!"

ప్రసాద్ మూగవాడిలా ఆ పేకేట్ తీసుకొని గుమ్మందిగి వెళ్ళిపోయేడు!....

[సశేషం]

## జ్వరయుగం
(17 వ పేజీ తరువాయి)

ర్లన్నా డబ్బుపోయినా మానే గాని హృదయంలో అకట్టుకుపోతారు నాకు తెలిసిన డాక్టరొకాయన నవ్వుతూ పలకరిస్తాడు. చికిత్సకూడ అంతే. ఎంతిస్తే అంత పుచ్చుకుంటాడు. బిల్లు చేసే పద్ధతిలేదు. దీని వలన వ్యాపార సరళి దెబ్బతింటుందంటారా!" కానే కాదు పెరుగుతుంది డాక్టరుమీద మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. ఎక్కువా చెల్లింపవచ్చు లేదా తక్కువేగావచ్చు మళ్ళీ అ డాక్టరు దగ్గరకే వతసంగా చనువుతో రావడానికి అవకాశం లేకపోలేదు

### మందుల షాపుతో వచ్చిన చిక్కు

నా చిన్ననాటి మిత్రుడొకాయన రైలు ప్రయాణంలో ఆకస్మికంగా కలిసికోవడం జరిగింది. ఆ మాట ఈ మాట మధ్యలో నీ ప్రాక్టీసు ఎలా నడుస్తుందోయ్ అన్నా?

"ఆ! ఏం ప్రాక్టీసోయ్. మందుల షాపు లొచ్చాయి గుట్టు మట్టు లేకుండాపోయింది ప్రతి వెధవాయి మనదాకా రావడంలేదు. పత్రికల్లో ప్రకటనలు అవి గట్రా చదువుకొని ఏకంగా మందుల షాపుల్లో మందులు కొనుక్కుపోతున్నారు.

రోగాలు ఎంత ఎక్కువైతే మా వ్యాపారం అంత ముమ్మరంగా సాగుతుంది. అయినా ఫరవాలేదు. ఎప్పుడూ చేతిలో రెండు కేసులుంచుతా. క్రొత్తవి రాగానే వాటిని నయం చేస్తా." 'ఆదేమి'టన్నా ఆశ్చర్యంగా!?! అంతే వాళ్ళ రోగాన్ని హెచ్చించడం తగ్గించడం మన చేతుల్లో ఉంది. డబ్బు లేకపోతే ఎలా? అందుచేత పంచవర్ష ప్రణాళికలాగ అంచె లంచెలుగ నయం చేస్తుంటా" అన్నాడు సిగరెట్ పొగ వొదులుతూ.

రోగాల్ని రోగుల్నిన్ని పెంపొందించడమే గాక శాస్త్రవిజ్ఞానం పేరుతోటి క్రొత్తవ్యాధులతోబాటు మందులుకూడ కనిపెట్టడం జరుగుతున్నందుకు సంతోషించాల్సిందే!


## ప్రకటన

బాపట్ల సబుకోర్టులో

S. C. 226/60 E. P 18/62

ఆలూరు వెంకట శేషగిరిరావు

and

ములుకుట్ల అనంత లక్ష్మమ్మ

వాది తరపు షెడ్యూలు

గుంటూరు డి॥ బాపట్ల సబ్॥ డి॥లో చేరిన మూలపాలెం గ్రామంలోని ప్రతివాది తాలూకు జప్తుఅయి వేలం కావలసిన స్థిరాస్థి వివరం.

డి॥ నెం॥ 637/1 రు య 2-96 ట్లులో రు. 20-0-0 శిస్తుగల య 1-50 ట్లు మాగాణీభూమికి హద్దులు.

తూ: ఖతిజాబీబి భూమి

ద: వడ్డె రోశయ్యభూమి

ప: పూరుబండి పున్నయ్యభూమి

ఉ: పంట కాల్వ

యీ హద్దులలోని య 1-50 ట్లు మాగాణి

వేలం వాయిదా, 1-7-63

P. Hanumantha Rao
B. A. B. L.
Advocate for D.H.R.




నర్తకి

చిత్రకారుడు: ఇవటూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు. (రాజమండ్రి)